వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 17 సెప్టెంబర్ 2023

ఎస్పీకి ఫిక్కీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు

కడప క్రైం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ), స్మార్ట్ పోలీసింగ్ అవార్డుల పేరిట జాతీయ స్థాయిలో ప్రతి ఏటా అందజేసే ప్రతిష్టాత్మక అవవార్డు 2022కు గాను జిల్లా ఎస్పీకి లభించింది. కర్నూలు జిల్లా ఎస్పీగా సిద్ధార్థ్ కౌశల్ విధులు నిర్వర్తించే సమయంలో సాంకేతికతను పోలీసు సిబ్బందికి మరింత చేరువ చేసేందుకు, సమర్థ వంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలు గా ట్రైనింగ్ అండ్ యాక్టివిటీస్ ఫర్ టెక్నాలజీ అడాప్షన్ (టీఏటీఏ)ను రూపొందించి అమలు చేసి సత్ఫలితాలు సాధించారు. ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ కేటగిరిలో జిల్లా ఎస్పీకి అవార్డును ఫిక్కీ నిర్వాహకులు ప్రకటించారు.

మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆది మూలపు సురేష్‌ను కడప నగరం లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం లో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి మంత్రి పుష్ప గుచ్చం అంద జేశారు. ఈ సంద ర్భంగా వారు పలు విషయాలపై ముచ్చటిం చారు. కార్యక్రమం లో పలువురు పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కడప సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

శనివారం స్థానిక 25/1 డివిజన్ కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు ఆధ్వర్యంలో సచివాలయం-1 పరిధిలోని రాధాకృష్ణ నగర్, సచివాల యం-1 లోని ఆకుల వీధి వద్ద పలు వీధులు, ప్రాంతాలలో లిగడప గడపకూ మన ప్రభుత్వం'' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత ఆకుల వీధి రామాలయం వద్ద నుండి ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. 25/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు, కాలనీవాసులు లిగడప గడపకూ మన ప్రభుత్వం'' కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషాకు ఘనంగా స్వాగతం పలికారు. 120వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరే టర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.లి

ముఖ్యమంత్రి వై యస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారం తో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారు లకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకా లను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ కె. సూర్య నారాయణ రావు, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, శివ కేశవ, ఆర్తీపుల్ల, జయచంద్రా రెడ్డి, పసుపులేటి మనోజ్, నాయకుర్రాళ్లు టి.వి. సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియ, మూలే సరస్వతి, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపు మహిళల జీవితాల్లో వెలుగురేఖలు నింపుతోన్న

వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం : జెసి గణేష్‌కుమార్

కడప సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ కాపు నేస్తం'' పథకం.. కాపు మహిళల జీవితాల్లో వెలుగులు రేఖలు నింపుతోందని జేసి జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... కాకినాడ జిల్లా నిడిదవోలు బహిరంగ సభ నుండి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా "వైఎస్ఆర్ కాపు నేస్తం''4వ విడత లబ్ది సాయం మొత్తాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలునుండి జేసి జి. గణేష్ కుమార్ తోపాటు.. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జెల వెంకట లక్ష్మీ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి. విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా కమిషన్ జనరల్ సెక్రటరీ కె. ఉమా మహేశ్వరి, పూసర్ల (కృష్ణ బలిజ) కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ టి. పి. వెంకట సుబ్బమ్మ, కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ అడపాల రామకృష్ణ, కో-ఆప్షన్ మెంబర్ రాజేశ్వరి లు హాజ రయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం స్థానిక విసి హాలులో.. "వైఎస్ఆర్ కాపు నేస్తం'' ద్వారా జిల్లా వ్యాప్తంగా వరుసగా 4వ విడతగా 7,074 మంది లబ్దిదారులకు మంజూరయిన రూ.10,61,10,000ల మెగా చెక్కును గౌరవ అతిథులు, బీసీ కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య లతో కలిసి జేసీ గణేష్ కుమార్ లబ్దిదారులకు అందజేశారు. అనంతరం జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ.. "వైఎస్ఆర్ కాపు నేస్తం'' ద్వారా అర్హులయిన బలిజ కాపు సామాజిక వర్గ మహిళలు 100% లబ్ది పొందుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు జీవనోపాధితో పాటు వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడుతున్నాయన్నారు. ఈ పథకం ద్వారా 2023వ సంవత్సరానికి గాను.. 4వ విడతగా జిల్లాలో అర్హులయిన 7,074 మంది కాపు, బలిజ, తెలగ, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి రూ.15,000లు చొప్పున రూ.10,61,10,000/-ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. అర్హత ఉండీ లబ్ది చేకూరడంలో ఏమైనా సమస్యలు ఉంటే.. సంబందిత సచివాలయాలలో గానీ లేదా సంబందిత శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో గానీ నేరుగా కలిసి తెలుపవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు : 1902 కు కూడా కాల్ చేసి తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ మెప్మా, డీఆర్డీఏ అధికారులు, సంబందిత సంక్షేమ శాఖాధికారులు, లబ్దిదారులయిన బలిజ, కాపు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

మైదుకూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళలాంటివని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మైదుకూరులో నూతనంగా నిర్మించిన పురపాలక భవనమును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవ త్సర కాలంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడంలో ప్రభుత్వంపై ప్రజల్లో గట్టి నమ్మకం, విశ్వాసాన్ని చూరగొన్నామని అన్నారు. మైదుకూరు మండలం పురపాలక సంఘంగా ఏర్పడ్డ 12 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. రూ.2కోట్ల 20 లక్షల నిధులు కేటాయించి పులివెందుల తర్వాత అతిపెద్ద మున్సిపల్ కార్యాలయంగా ఈ భవనాన్ని నిర్మించి నేడు నా చేతుల మీద ప్రారంభం చేయడం సంతోషంగా ఉందన్నారు. పురపాలక సంఘం ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని సేవలను వేగవంతంగా అందించా లన్నారు. పౌర సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిత్యం అందుబాటులో వుంటూ ప్రజలకు సేవలందించాలన్నారు.

మైదుకూరు పురపాలక సంఘ పరిధిలో రూ.75 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం జరిగిందన్నారు.అందులో బాగంగా రూ 8 కోట్లతో సిమెంట్ రోడ్లు, రూ.19 కోట్లతో తారురోడ్లు కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘ పరిధిలోని సిసి రోడ్లు, డ్రైన్ లు త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. వంద పడకల ప్రభుత్వాసుపత్రిని రూ.32 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. పట్టణంలో పాలిటెక్నిక్ కాలేజీని కూడా ప్రారంభించి అడ్మిషన్లు జరుగుతున్నాయి. జగనన్నకు చెబుతాం కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ జిల్లా అధికారులు మైదుకూరులో ఇటీవలే జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి మండల స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం మార్గం చూపుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని అందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. పంచాయతీ ఆఫీసులో అరకొర వసతులతో పురపాలక సంఘం కార్యక్రమాలు జరిపేవారని.. నేడు అన్ని అత్యాధునిక వసతులతో కౌన్సిల్ సమావేశ భవనంతో పాటు, పురసేవ, మెప్మా ఇతర గదులను ఓకే మున్సిపల్ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యం నాలుగు స్తంభాల మీద నడిచినట్లు ఈ ప్రభుత్వం జవాబుదారీతనం, పారదర్శకత, అవినీతిరహిత, సమర్థవంతమైన పరిపాలన అనే నాలుగు స్తంభాల మీద నడపడం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్నకు చెబుతాం జగనన్న సురక్ష పథకాలను సమీక్ష చేస్తున్నారని తెలిపారు.

ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల లబ్ది పొందకుంటే గ్రామ వార్డు సచివాలయ పరిధిలో తిరిగి అప్లై చేసుకుంటే అర్హులుగా గుర్తించి పథకాలను ధ్వైపాక్షిక పద్ధతిలో ఇస్తున్నామన్నారు. ఎక్కడ లేని విధంగా.. సంక్షేమ పథకాలకు క్యాలెండర్ అమలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి భావజాలానికి అనుగుణంగా తాము కూడా ప్రజలకు సేవలు అందిస్తామని.. ఈ సందర్భంగా ప్రజల ముందు హామీ ఇచ్చారు.

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా క్లాప్ పథకాన్ని అన్ని పురపాలక నగరపాలక సంస్థల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాబోకాలంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మైదుకూరు పట్టణంలో నిర్వహిస్తాము ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచ నూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, మూలె భరత్ రెడ్డి, పల్లెపోతుల కిరణ్మయి మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, కౌన్సిల్ సభ్యులు పురపాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక నిరాహారదీక్షలో టీడీపీ శ్రేణులు

గాలివీడు, సెప్టెంబర్ 16(ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్.. మాజీ ఎంఎల్ఏ రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక నిరాహారదీక్షలు శనివారం నాటికి నాల్గో రోజుకు చేరుకున్న సందర్భంగా గాలివీడు మండలానికి చెందిన మండల టీడీపీ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బాబు కోసం నేను సైతం అనే కార్యక్రమం ద్వారా మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేసి మద్దతు పలికారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో అవినీతి మచ్చలేని చంద్ర బాబుపై అక్రమకేసు పెట్టడంతో వివిధ రాష్ట్రాల్లో యువత, ఐటీ ఉద్యోగులు స్వచ్ఛంధంగా రోడ్లపైకి వచ్చి మద్దతుగా నిలిచారన్నారు. దార్శనికుడు భవిష్యత్ తరాలకు ఫలాలను అందించే విధంగా నిరంతరం ఆలోచించే వ్యక్తిని అనాలో చితంగా ఇలా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామంటూ పేర్కొం టూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. జగన్‌ను ఇంటికి పంపించేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎంఎల్ఏ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో కాగడాలు వెలిగించి ర్యాలీలో పాల్గొని మద్దతుగా గాలివీడు టీడీపీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు కార్యదర్శి వెంకటశివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్య క్షుడు లక్ష్మయ్య, టీడీపీ రాజంపేట ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు, మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు మహబూబ్‌బాషా, క్లస్టర్ ఇంచార్జి సత్యారెడ్డి, టీడీపీ సీనియర్ నాయ కులు మిట్టేనాయక్, మాజీ సర్పంచులు భద్రప్పనాయుడు, చినపరెడ్డి, రియాజ్, డా.రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ రెడ్డిప్రసాద్ రెడ్డి, నాగేశ్వరరావు, మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే జగన్ ప్రభుత్వం లక్ష్యం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం, సెప్టెంబర్ 16ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్య సంరక్షణే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలం మల్లూరు కస్పాలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన ప్రారంబ ంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కాలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సిఎం వైఎస్. జగన్ తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యతను సిఎం జగన్ తీసుకున్నారన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా గృహాలలో ఆరోగ్య సేవలు గురించి ఆరా తీసి అవిఅవసరమైన వారిని గుర్తించారు. 30 రోజుల పాటు విలేజ్ క్లీనిక్‌లతో జరిగే మెడికల్ క్యాంప్‌లలో మెరుగైన వైద్యసేవలు అవసరమైనవారిని గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆస్పత్రులలో వైద్యసేవలు అందిస్తారన్నారు. జడ్పీ మాజీ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య శ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి శ్యామ్ చంద్ర, మాజీ సర్పంచ్ అమ్మాజీ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మాజీ సర్పంచ్ బాచిరెడ్డి, వైసిపి నాయకులు బయారెడ్డి, అన్వర్ బాషా, చంద్రారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా కొవ్వొత్తుల నిరసన

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా తెదేపా నాయకులు శనివారం పొట్టి శ్రీరాములు సర్కిల్ నుంచి వన్‌టౌన్ వరకు భారీ కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విభజన ఏపీ ముఖ్యమంత్రిగా 16వేల కోట్ల లోటులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయించారని గుర్తు చేశారు. అక్రమ అరెస్టులతో ఆయన్ను జైలుకు పంపడం ప్రభుత్వ దుర్మార్గమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతా రన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ పతనం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు శివ, కొండారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అమీర్, ఖాసీం, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయిస్తూ అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు స్థానిక పాత బస్టాండు సమీపంలోని అన్న క్యాంటీన్ నుండి

శివాలయం కూడలి వరకు ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తి యార్ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లపోతుల నాగరాజు టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి మెట్టుపల్లి ప్రభాకర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కాగడాల ప్రదర్శన

ప్రొద్దుటూరు టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుండి శివాలయం కూడలి వరకు కాగడాల ప్రదర్శన కొనసా గించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారా యణమ్మ కౌన్సిలర్ వైయస్ మహమూద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా ఆవుల దస్తగిరి తాటి శ్రీనివాస యాదవ్ బోడల బాబుల్ రెడ్డి సుర సుర శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధైర్యపడకండి అండగా ఉంటాం

34 కుటుంబాలను పరామర్శించిన నల్లారి తనూజారెడ్డి

పీలేరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్తః

పీలేరు నియోజకవర్గంలో తెదేపా నాయకులపై అక్రమ కేసులలో భాగంగా కలికిరి మం డలానికి చెందిన 34 కుటుంబా ల్ని పరామర్శించి తెదేపా కేడ ర్‌కు భరోసా ఇస్తున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి న ల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల యుద్ధభేరి కార్యక్రమంలో తంభళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని అంగళ్లులో జరిగిన కార్యక్రమంలో వైసీపీ మూకలు సష్టించిన అల్లర్ల కేసులో అజ్ఞాతంలో ఉండి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి కుటుంబాల్ని పరామర్శించి సుడిగాలి పర్యటన చేశారు.కలికిరి మండలంలోని నగిరిపల్లె, బాలయ్య కుంటవడ్డి పల్లె, స్వరకాయలపేట, మహల్, మేడికుర్తి, కొటాల, ఈతమాను వడ్డిపల్లె, పలుగ్రామాలలో తెదేపా నల్లారి అభిమానులపై అక్రమ కేసులు పెట్టడంతో 34 మంది పరారీలోఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ అధైర్యపడకండి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. అక్రమ కేసులు పెట్టి అనవసరంగా టీడీపీ కేడర్ నల్లారి కుటుంబ అభిమానులపై కక్షసాధింపు చర్యలు తగవని హితవు పలికారు. అక్రమ కేసులు ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజా ప్రళయం తప్పదని ప్రజల తీర్పు కోసం కట్టుబ డి ఉన్నామన్నారు. అక్రమ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కేసులకు భయపడేది లేదని నిండా మునిగాక చలేముందని ప్రభుత్వ ప్రతీకార చర్యలపై ప్రజల తిరుగుబాటు మొదలైందని జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు , కార్యకర్తలు మహిళలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీగణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 18 సోమవారం నుండి శ్రీ గణపతి మహోత్సవ కమిటీ శివాలయం వారి ఆధ్వర్యంలో పంచమ రాత్రులు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అట్లా నరసింహారెడ్డి కోశాధికారి తెల్లాకుల సుబ్ర హ్మణ్యం వెల్లడించారు. శనివారం స్థానిక శివాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సనాతన హైందవ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా 46 సంవత్సరాలుగా అత్యంత వైభవోపేతంగా గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు సహకరించిన దాతలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సమావేశంలో కమిటీ కార్యదర్శి అట్ల నరసింహారెడ్డి కోశాధికారి తెల్లాకుల సుబ్రమణ్యం ఆర్గనైజింగ్ సెక్రటరీ గోన ప్రభాకర్ రెడ్డి శ్రీరాములయ్య దొంతు ఓబులేసు మేడ సుబ్బరామయ్య నగరూరు చంద్రగుప్త కొంగటి సుబ్బారావు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్పి

చాపాడు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పి మైనుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు నిలిపే ప్రదేశాలలో ఉత్సవ కమిటీ పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ఘర్షణలు తావు లేకుండా చూసు కోవాలన్నారు. నిమజ్జనానికి తీసుకెళ్లే వాహనాలకు రికార్డుతో పాటు, వాహనచోదకుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో పిల్ల లను నిమజ్జన ప్రాంతానికి తీసుకెళ్లకూడదని తెలిపారు.

జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు లను తొలగించారని జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ ప్రచా రాన్ని పూర్తిగా ఖండించారు. శనివారం కడప ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, ఉపాధ్యక్షులు కె.సుదాకర్ మాట్లాడుతూ వాస్తవానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడప జిల్లా కమిటీ తొలగించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు. కడప జిల్లా అధ్యక్షుడిగా బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోవింద్ నాగరాజులు కొనసాగుతున్నారని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రం, సలహాదారులు ఖాదర్ బాషా, గౌరవ అధ్యక్షులు గురుస్వామి, సంఘం నేతలు మునిరత్నం గౌడ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పస్తం అంజి, సుబ్బరాయుడు, జయలక్ష్మి, సీఆర్ఐసునీల్ జయంత్, సుబ్బారావు, మల్లి, గంగయ్య పాల్గొన్నారు.

చెన్నూరు ఎఇ అవినీతిపై విచారణ జరపండి

కడప, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఎఇ అవినీతిపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చెన్నూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఎఇ అవినీతికి అంతులేకుండా పోతుందని తెలిపారు. మండలంలో విద్యుత్ అధికారులు ఇష్టానుసారంగా నడుచుకుంటున్నారని, వినియోగదారులకు పలికే పరిస్థితుల్లో లేరని ఆయన దుయ్యబట్టారు. కొత్త మీటర్లు బిగించాలంటే ముడుపులు ఇవ్వాల్సిందేనని లేని పక్షంలో అవాంతరాలు సృష్టిస్తారన్నారు. ఇటీవల ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి కడప గడప కార్యక్రమంలో అత్యవసరంగా రెండు విద్యుత్ నియంత్రికలు మంజూరు చేయగా అందులో ఒకటి రామాలయం సమీపంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు రెండు నెలల క్రితం అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుత్ నియంత్రికను అమర్చక పోగ ఎఇ అవినీతికి పాల్పడి నిర్మాణం పూర్తి అయిన నియంత్రిక దిమ్మెను తొలగించడం అనే విషయం ఎవిధంగా అర్థం చేసుకోవచ్చో ఉన్నతాధికారులు తెలపాలన్నారు. ఎందుకు తొలగించారని స్థానికులమైన మేము ఎఇని కోరగా నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను మీరు ఎవరికి చెప్పుకుంటారో, ఏమి చేసుకుంటారో చేసుకొండి అంటూ మా పై దురుసుగా మాట్లాడడం బాధకరంగా ఉందన్నారు. ప్రజలకు జవాబుదారి తనంగా ఉండవలసిన అధికారులే ఈ విధంగా ప్రవర్తిస్తుంటే ఇలా మా సమస్యలను ఎవరికి చెప్పాలి పరిస్కార మార్గం ఏమిటో అధికారులే తెలపాలన్నారు. మండలంలో విద్యుత్ విషయంలో చాలా అవినీతికి పాల్పడుతున్నారని వెంటనే ఇటువంటి అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి రమణారెడ్డి, ఎన్. వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, చంద్రకళావతి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై ఎఇని వివరణ కోరగా నేను మండలంలో ఎటువంటి అవినీతికి పాల ్పడలేదని ఆ దిమ్మె తొలగించే విషయంలో పిర్యాదులు వచ్చాకే విచారించి తొలగించామన్నారు.

మహిళా కేంద్ర కారాగారం తనిఖీ

కడప లీగల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మహిళా కేంద్ర కారాగారాన్ని శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఛార్జి సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌కుమార్ తనిఖీ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్తను వివరించారు. పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలిపారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించ వచ్చన్నారు. కార్యక్రమంలో జైలుఅధికారులు, డాక్టర్లు, సిబ్బంది, మహిళాఖైదీలు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మోక్షగుండం విశ్వేశ్వరయ్యను యువ ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని కడప కార్పొరేషన్ సీపీ సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్రకుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కడప నగరంలోని ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో ఇంజినీర్స్‌డే కార్యక్రమాన్ని ఆల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజినీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ గంజికుంట గణేష్, ఆల్ట్రాటెక్ సిమెంటు టెక్నికల్ మేనేజర్ చక్రవర్తిరెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ విజయ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ఇంజినీర్లు, యువ ఇంజినీర్లు పాల్గొన్నారు.

శ్రీసాయి వికాస్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలు

చిట్వేలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

చిట్వేలి గ్రామ పరిధిలోని శ్రీసాయి వికాస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణాన్ని రక్షించే క్రమంలో భాగంగా మట్టితో వినాయకుని విగ్రహాన్ని తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ గణనాధుని స్తుతిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. కరస్పాండెంట్ తిరుమలరెడ్డయ్య మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, కృత్రిమ రసాయనాలతో తయారు చేసిన విగ్ర హాలు పర్యావరణానికి హాని చేస్తాయని విద్యార్థులకు తెలియపరిచారు. వినాయకచవితి పండుగ గొప్పతనాన్ని బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాజి భాస్కర్, ఉపాధ్యాయులు చంద్రమోహన్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

17న విశ్వకర్మ జయంతి వృత్తి పనిముట్ల ప్రదర్శన

వైవీయూ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న (ఆదివారం) విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించ మని ఆదేశాలు జారీచేసిన సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వ ర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో రేపు ఉదయం విశ్వకర్మ జయంతి మరియు వృత్తి పనిముట్ల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ ప్రసాదరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కంసాలి, వడ్రంగి, శిల్పి, కమ్మరి, కంచరి వృత్తులవారిని సత్కరించడంతో పాటు, ఆ వృత్తులవారు ఉపయోగించే పనిముట్లను ప్రదర్శిస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చేతివృత్తుల విశిష్టత, వారు ఉపయోగించిన పని ముట్లపై అవగాహన కలుగుతుందన్నారు. రాబోవు తరానికి ఈ కార్యక్రమం విజ్ఞానదాయకంగా నిలుస్తుందని తెలియ జేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ ఆచార్య చింతా సుధాకర్, విశిష్ట అతిథిగా ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, గౌరవ అతిథిగా డా.వల్లూరు బ్రహ్మయ్య పాల్గొననున్నారు. ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి సభాసమన్వయం చేస్తారు.

నిజమైన ఓటర్లను గుర్తించాకే జాబితా తయారు చేయండి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

నియోజకవర్గంలో నిజమైన ఓటర్లను గుర ించాకే ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డిని కోరారు. శని వారం ఆయన ఆర్‌డిఓను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లా డుతూ మరణించిన ఓటర్లు 9వేలు కాదు తప్పుడు ఫిర్యాదుపై చర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. రాజంపేట నియోజక వర్గంలో బతికున్న వారు చనిపోయినట్లు, కొందరు ఊరు వదలి వెళ్లిపోయినట్లు ఎన్నికల అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవా లన్నారు. నియోజకవర్గంలో 9,400 మంది నిజమైన ఓటర్లను చనిపోయారనే నెపంతో కారణాలు చూపిస్తూ అక్రమ ఓట్లు తొలగించాలని ఫిర్యాదు చేయడం విచారకరమన్నారు. దీనిపై విచారణ చేపట్టాలన్నారు. ఒంటిమిట్ట మండలం వైస్ ఎపిపి బతికుండగానే చనిపోయినట్లు చేపట్టారన్నారు. నందలూరు, వీరబల్లి, రాజంపేట, సుండుపల్లి మండలాల్లో సమగ్ర విచారణ జరపాలని తెలిపారు.

రాజంపేట ట్రాన్స్‌కో ఈఈగా రాజశేఖర్‌రెడ్డి నియామకం

రాజంపేట సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

రాజంపేట డివిజనల్ ట్రాన్స్‌కో అధికారిగా ఎన్. రాజశేఖర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డికి పదోన్నతి లభించింది. తిరుపతి కార్పొరేట్ ఆఫీసుకు ఎస్ఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో మదనపల్లిలో ఈఈగా పని చేస్తున్న చంద్ర శేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాజ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో విద్యుత్‌సరఫరా విషయంలో ప్రధానంగా దృష్టి సారిస్తామన్నారు.

అన్నదానమే ఆత్మ సంతృప్తినిస్తుంది

సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో నిరాశ్రయులకు పాదచారులకు ప్రయాణికు లకు ప్రజలకు అన్నదానం చేయడంలో ఆత్మసంతృప్తి కలుగు తుందని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలలో శనివారం పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ భోజనం చేసి తమ సంతృప్తి ని వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ అంటూ చల్లా రాజగోపాల్ ను అభినం దించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆయనకు ఆయురా రోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని భగవంతుని కోరారు. కార్యక్రమంలో మూగ బోయిన శ్రీనివాసులు నల్లం రవిశంకర్ సీతంపల్లి రమణ జయ చంద్ర శివ రామచంద్రరాజు నాయి బ్రాహ్మణ శ్రీనివాసులు యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కడప నగరంలో ఎస్పీ పోలీసుస్టేషన్ల ఆకస్మిక తనిఖీ

కడప క్రైం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం కడప నగరంలోని తాలూకా పోలీసుస్టేషన్, రిమ్స్, సైబర్‌క్రైం, చిన్నచౌకు పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయా స్టేషన్ల పరిధిలో సిబ్బంది నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అంతేకాకుండా మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఎస్పీ స్టేషన్ల తనిఖీ సమయంలో సీఐలు రాజా, నరసింహారెడ్డి, రామచంద్ర, సైబర్ క్రైం ఎస్సై మధు మల్లేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గిఫ్ట్‌స్కీం లాటరీ విజేతలకు బహుమతులు అందజేత

మైదుకూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మైదుకూరు ఆర్టీసీ డిపోలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు పోరుమామిళ్ళ టూ కడప, గిద్దలూరు టు మైదుకూరు బస్సులలో ఏర్పాటు చేసిన గిఫ్ట్ స్కీం పద్ధతిని వినియోగించుకున్న ప్రయాణికులకు శనివారం మైదుకూరు బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మైదుకూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ హారిక, సీనియర్ క్లర్కు శాంతి లు కలసి లాటరీ తీశారు, ఈలాటరీలో మొదటి బహుమతి ప్రెషర్ కుక్కర్‌ను కె. సిద్దయ్య, కె. పవన్, కె.అనిల్ కుమార్‌కు అందజేశారు. రెండో బహుమతి చీరలను కళ్యాణ్, వై. కార్తీక్, జి. గంగయ్యకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగస్తులు ప్రయాణికులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని సంబంధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యం కోసం ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఎట్టకేలకు ఆయుష్మాన్‌భవ కార్యక్రమం ఎంతో చక్కటి పథకమని అన్నారు. వైద్యులు పూర్తిస్థాయిలో రోగులకు చక్కటి వైద్యాన్ని అందిస్తే తప్పక వారు అనారోగ్యం నుండి ఆరోగ్యంగా మారతారని అన్నారు. వైద్యులు కూడా బాధ్యతతో వైద్యసేవల పట్ల అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సుధాకర్‌రాజు, సర్పంచ్ శివయ్య, కన్వీనర్ రమేష్, రవూఫ్, డాక్టర్ దయాకర్, పుష్పలత, వైఎస్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో ఓజోన్ సంరక్షణ

ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారా ఓజోన్ పొర దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. "అంతర్జాతీయ ఓజోన్ పర సంరక్షణ దినోత్సవం" సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం లో విద్యార్థులు, వాలంటీర్లు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభం సందర్భంగా ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బతిన్నం ద్వారా పర్యావరణం తో పాటు మానవుని ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ఓజోన్ పనులు దెబ్బతీసే ఉద్గారాలను తగ్గించే ప్రయత్నం జరగాలని అ దిశగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ పరిపాలన భవనం నుంచి మొదలై సివి రామన్ సైన్స్ బ్లాక్ వరకు కొనసాగింది. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ప్రధానాచార్యులు ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి " పర్యా వరణము మానవులపై ఓజోన్ ప్రభావం" పై ఉపన్యసిస్తూ మోటార్ వాహనాల వినియోగాన్ని తగ్గించాలని అలానే రసాయనిక ఎరువుల స్థానంలో సంప్రదాయ కేరులను వినియోగించాలని సూచించారు. విరివిగా మొక్కలు నాటడం ద్వారా ఓజోన్ పొర దెబ్బతినకుండా కాపాడుగలుగుతామన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర శాఖ విశ్రాంత ఆచార్యులు రాజూరి రామ కృష్ణారెడ్డి ఓజోన్ పొర స్థితిగతులు, పర్యవసానాల గురించి అవగాహన కల్పించారు. ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకత గురించి పర్యావరణ శాఖ సహ ఆచా ర్యులు డా. టి చంద్రశేఖర్ వివరించారు. వైవియు జాతీయ సేవా పథకం సమన్వయకర్త డా. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిఓడా. ఎస్పీ వెంకటరమణ, డా. శ్రీనివాస రావు, డా.వి. సునీత, డా. కె.సునిత, డా. పి.సరిత, ఆచార్య ఎ.మధుసూదన్‌రెడ్డి, వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు పుణ్యమా అని నేతలు ఒకటయ్యారు

రాజంపేట సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

చంద్రబాబు పుణ్యమా అని కత్తులు దూసుకున్న నేతలు ఒకట య్యారు. రాజంపేట తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం పోటీ పడుతూ వర్గపోరుతో కత్తులు దూసుకున్న నేతలు చంద్రబాబు పుణ్యమా అని మా దారి రహదారి అంటూ ఒకటయ్యారు. చంద్రబాబు విడుదల కావాలని కోరు తూ ప్రొద్దుటూరు టిడిపి నేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేపట్టిన తిరుమల పాదయాత్ర తో ఇప్పటి వరకు వర్గపోరులో కొట్టుమిట్టాడుతున్న అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల సీనియర్ నేత మేడా విజయశేఖర్‌రెడ్డి ఇటీవలే పార్టీలో చేరగా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి శనివారం ప్రవీన్ కుమార్‌రెడ్డి పాదయాత్ర లో పాల్గొన్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అయింది. ఇదే విధంగా పార్టీ కోసం అందరూ కలిసి పని చేస్తే బహిరంగంగా ప్రకటించారు. అనంతరం సాయంత్రం చీకటి పడ్డాక రైల్వే ఫైఓవర్ బ్రిడ్జిపై చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున ్న రాజంపేట అర్బన్‌సిఐ నరసింహారావు, ఎస్ఐ లక్ష్మిప్రసాదరెడ్డి అడ్డుకున్నారు. దీంతో కొద్దో నపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీసులు వారికి నచ ్చ చెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అంతకు ముందు నాలుగవ రోజు దీక్షల్లో పాల్గొన్న వారికి న్యాయవాదులు సంఘీభావం తెలిపారు. కోర్టు తీర్పుపై తాము మాట్లాడ కూడదనీ, అయితే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేయడం ఆశ్చర్యంగా ఉందని రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ పేర్కొన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు గన్నె సుబ్బనరసయ్యనాడు, సంజీవరావు, ప్రతాప్ రాజు, న్యాయవాదులు క్రిష్ణకుమార్ పాల్గొన్నారు.

వైద్యులకు రక్షణ కల్పించాలి

రాజంపేట సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణవైద్యులకు అన్ని విధాల రక్షణ కల్పి స్తేనే ప్రజలకు మంచి వైద్యం అందు తుం దని అభద్రతా భావంతో ఉద్యోగం చేయడం కష్టమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ పేర్కొ న్నారు. రాజంపేట ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి పెద్ద సంస్థ అన్నారు. తామంతా ప్రయివేటు వైద్యులమని అపోహ ఉందనీ, అది నిజం కాదన్నారు. ఆసుపత్రులపై భౌతిక దాడులు ఎక్కువ య్యాయనీ, అందోళన చేశారనీ, ఇది ఏమాత్రం మంచిది కాదన్నారు. వైద్యులపై కేసుల నమోదుకు నిర్దిష్టమైన నియమావళి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు ఏకగవాక్ష విధానంలో అనుతులు మంజూరు చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం మంచిదే అయినా బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. 25పడకల ఆసుపత్రులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తింప చేయాలని చెప్పారు. సమావేశంలో సంయుక్త కార్యదర్శి ఏ.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ బాల రాజు, డాక్టర్ సునీల్, డాక్టర్ కామేశ్వరమ్మ, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ నాగచంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

4వ నిరసన దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ నందు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో 4వరోజు నిరాహారదీక్ష శిబిరం కొన సాగు చున్నది. మేము సైతం బాబుకు అండగా అంటూ ప్రొద్దుటూరు మండలం రురల్ నాయకులు పాల్గొన్నారు. 4వరోజు నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావంగా దీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మండల ప్రెసిడెంట్ కోడెల బాబుల్‌రెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగ ముని రెడ్డి, కామనూరు సర్పంచ్ గౌస్, మాజీ సర్పంచ్లు కల్లూరు నిరంజన్ రెడ్డి, బొజ్జా వారిపల్లె లక్ష్మయ్య, సోములవారిపల్లె సాంబశివుడు, కాకిరెనిపల్లె లక్ష్మీ నారా యణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మండల మల్లిఖార్జున రావు, మాజీ ఎంపిటిసి ధనుంజయ ఆచారి, మాజీ ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, నాయకులు సీతంపల్లె చంద్ర, కొత్తపేట ప్రతాపరెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, నక్కలదిన్నె దానియేలు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్ష అనంతరం శ్రీ కనక పరమేశ్వరి అమ్మవారి శాలలో చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని మాజీ ఎమ్మెల్యే వరద పూజలు నిర్వహించారు.

స్కిల్‌హబ్ ద్వారా మహిళలకు చేయూత

వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా నిరుద్యోగ మహిళలు యువతులకు స్కిల్ హబ్‌ద్వారా శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదుగుదల చేసినందుకు ముఖ్యమంత్రి చక్కటి ఉపాదిని ఏర్పాటు చేశారని అన్నారు. రైల్వేకోడూరు పట

ఆయుష్మాన్ భవ మనందరి బాధ్యత

– డీపీఎంవో డా.లోకవర్ధన్

కలికిరి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

ఆయుష్మాన్ భవ కార్యక్రమం విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్ పేర్కొన్నారు. శనివారం కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి డీపీఎంవో డా.లోకవర్ధన్, కలికిరి మండల జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ సతీష్‌రెడ్డి, సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్‌లు జ్యోతిప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఎంవో డా.లోకవర్ధన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 13వ తేదీన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మూడు అంశాలతో జరుగుతుందన్నారు. మొదటి దశలో ఇంటింటికి వెళ్లి పీఎంజేవై కార్డులను సీహెచ్‌ఓలు పంపిణీ చేస్తారన్నారు. 2వ దశలో ఆయుష్మాన్ హెల్త్ విలేజ్ క్లినిక్‌లలో ఈనెల 17 నుంచి గ్రామ హెల్త్ క్లినిక్‌లలో రెఫర్ చేసి రోగులకు ప్రత్యేక నిపుణులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈనెల 30వ తేదీ వరకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అక్టోబరు 2న ప్రతి గ్రామ హెల్త్ క్లినిక్ నందు గ్రామ ఆరోగ్య పోషణ, పారిశుద్ధ్య కమిటీలతో ఆయుష్మాన్ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి ఆసుపత్రి వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ సాధించడమే మా లక్ష్యం

జిల్లా అధికార ప్రతినిధి రవీంద్రమాదిగ

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఎస్‌సి వర్గీకరణ సాధించడమే మా లక్ష్యమంటూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వై.రవీంద్రమాదిగ అన్నారు. ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కొరకై ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న రిలేనిరాహరదీక్షల్లో భాగంగా మదనపల్లె తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయం చేసే దిశగా ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కలిగించే దిశలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. 29ఏళ్ల మా పోరాటంపై బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. వైకాపా ఎంపిలు మాదిగలకు న్యాయం చేసేలా పార్లమెంటులో చర్చించాలన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరేటివాసు మాదిగ, ఎంఎస్‌పి పట్టణ ఇన్‌చార్జ్ రాజా, నాయకులు లక్ష్మీపతి, శీనూ, రమణ, మనోజ్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

బాబుతో మేము సైతం...

మూడవ రోజు కొనసాగిన దీక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు మూడవ రోజు శనివారం రిలేనిరాహరదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తనయుడు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశశ్వీరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల ఆధ్వర్యంలో అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహరదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బాబుకు మద్దతుగా మేముసైతం అన్న నినాదంతో నిరాహరదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, ఆంజినేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు బండి సిద్దప్ప, నాయకులు ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ, రామసముద్రం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగన్ కాలనీలో రోడ్డుకు అడ్డంగా వాటర్‌ట్యాంకు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట గోవర్ధనగిరి కొండ కింద కొత్తగా లబ్దిదారులకు జగన్‌కాలనీ మంజూరు చేశారు. ఈ కాలనీలో సుమారు 30 కుటుంబాలు వరకు ఇండ్లు నిర్మించుకొన్నారు. కాగా కాలనీ రోడ్డు మధ్యలో అధికారులు వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయడం పట్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డులో వాహన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మందస్తు ఆలోచన లేకుండా రోడ్డుకు అడ్డంగా ట్యాంకును ఏర్పాటు చేయడం పట్ల చిన్న వాహనం కూడా రోడ్డులో వెళ్ళేందుకు వీలులేకుండా పోతోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగాఉన్న వాటర్‌ట్యాంకును పక్కన ఏర్పాటు చేయాల్సిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు. అదే విధంగా జగన్ కాలనీలో మురుగునీటి కాలువలు, సిసిరోడ్లు నిర్మించాలని కోరుతున్నారు. కాలనీలో పలువురు నివాసాలు ఉంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదే విధంగా శ్రీవారినగర్‌లో కూడా రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

మహల్‌లో ఆయుష్మాన్ భవ కార్యక్రమం విజయవంతం

కలికిరి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మండలంలోని మహల్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఆయుష్మాన్ భవ కార్యక్రమం సూపరింటెండెంట్ భవానీ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయుష్మాన్‌భవ కార్యక్రమం గురించి భవానీ శంకర్ విపులంగా వివరించారు. దీంతో ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నరసింహాస్వామికి శనివారం పూజలు

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

అనపగుట్ట సమీపంలోని శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామికి ప్రత్యేక అలంకరణలు చేసి శనివారం పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి అర్చనలు, పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా శనివారం పూజలు వైభవంగా జరిగాయి. శ్రీవరాల ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మిద్దెపై నుంచి పడి వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

మిద్దెపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మృతుని కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. బి.కొత్తకోట మండలం బయప్పగారిపల్లి పంచాయితీ మొరంపల్లికి చెందిన రెడ్డెప్పరెడ్డి కుమారుడు మల్లికార్జునరెడ్డి (32) శుక్రవారం రాత్రి మిద్దెపైకి వెళ్లాడు. అనంతరం కిందికి దిగే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మల్లికార్జునరెడ్డిని కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య అశ్వని, కుమారుడు ఓంకార్‌రెడ్డి, కుమార్తె సుమలతలు వున్నారు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంను శవపరీక్షల అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

21,23వ తేదిల్లో సదరన్‌క్యాంప్ స్పెషల్‌డ్రైవ్

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో ఈనెల 21, 23వ తేదిల్లో సదరన్‌క్యాంప్ స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి తెలిపారు. శనివారం డాక్టర్ పద్మాంజలి మాట్లాడుతూ వికలాంగులకు ధృవీకరణ పత్రాలు అదంజేయుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండురోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంప్‌లో ఆర్థో, విజువల్, ఈఎన్‌టి, మెంటల్ విభాగాల్లో లోపాలు వున్నవారిని గుర్తించి వారికి ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. ఇందుకు వికలత్వం వున్నవారు 21, 23వ తేదిల్లో వారి ఆధార్‌కార్డు తీసుకుని నేరుగా ఆస్పత్రికి రావాలన్నారు. క్యాంప్‌కు హాజరైన వారికి ఇక్కడే ఆన్‌లైన్ చేయటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్‌రాజు, సీనియర్ వైద్యులు జ్ఞానేశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు రికార్డులు కలిగి ఉండాలి : ఎస్ఐ

రామసముద్రం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని ప్రజలు వినాయకచవితి పండగ సందర్భంగా ఊళ్ళకు పోయేటప్పుడు ఇంటి యజమానులు ఇంటికి తాళాలు వేసి భద్రపరుచుకొని వెళ్ళాలని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. తాళాలు వేసిన తరువాత పోలీసులకు సమాచారం ఇస్తే పోలీసు భద్రత కల్పిస్తామన్నారు. అంతేకాకుండా ప్రజలు ద్విచక్రవాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా పెట్టుకొని రోడ్లుపైకి రావాలన్నారు. లేనిచో రికార్డులు సరిలేనపుడు శిక్షలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ కోసం మా పోరాటం

రామసముద్రం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఎస్‌సి వర్గీకరణ సాధించడం కోసమే మా పోరాటమంటూ ఎమ్మార్పీఎస్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్రిష్ణమూర్తి అన్నారు. ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కొరకై ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న రిలేనిరాహరదీక్షల్లో భాగంగా రామసముద్రంలో శనివారం రిలేదీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయం చేసే దిశగా ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కలిగించే దిశలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. 30ఏళ్ల మా పోరాటంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. వైకాపా ఎంపిలు మాదిగలకు న్యాయం చేసేలా పార్లమెంటులో చర్చించాలన్నారు. ఈ దీక్షలో ఎంఎస్‌సి మండల ఇన్‌చార్జ్ కొండప్ప, ఎంఆర్‌పిఎస్ అ్యక్షులు రాజేష్, వెంకటరమణ, రామచంద్ర, కిట్టు, ప్రశాంత్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకులు అక్రమ అరెస్టుపై నిరసన

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

గిరిజన నాయకులను అక్రమ అరెస్టుపై బంజారా సేవాసంఘం అధ్యక్షులు అమరేంద్ర నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఓఎఫ్ఆర్ గిరిజనులకు ప్రభుత్వ భూములనుఇవ్వడం లేదన్నారు. గతంలో గిరిజనుల పేరుతో పెద్దలే ఈ భూములను కాజేశారని తెలిపారు. ఈ విషయంపై మొదటి నుంచి పోరాటాలు చేస్తున్నా ప్రయోజనం కల్పించడం లేదన్నారు. పోరాటాలు చేస్తున్న గిరిజన నాయకులు బక్కేవిశ్వనాథ్‌నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు మూడో శంకర్‌నాయక్, గిరనిజన ప్రజలను అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత బంజారా సేవాసంఘం అన్నమయ్యజిల్లా అధ్యక్షులు పి.అమరేంద్రనాయక్, ట్రెజరర్ ప్రభాకర్‌నాయక్, నక్కలదిన్నెతాండా యూత్ లీడర్ సునీల, పి.తిరుమలేషనాయక్, కోమల్ నాయక్, ఏబిబిఎస్ జిల్లా సభ్యులు తిరుపాల్‌నాయక్‌లు పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంటు సృష్టించి ఇంటిని విక్రయించారు

బాధితురాలు నాగరత్న ఆవేదన

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో ఇళ్ళు నిర్మించుకుంటే అధికార పార్టీ నాయకుని అండతో అతని అనుచరులు నకిలి పత్రాలు సృష్టించి పోర్జరీ సంతకాలతో ఇంటిని విక్రయించారని బాధితురాలు నాగరత్న ఆరోపించారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2006తో తనకు అధికారులు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి ఇంటి పట్టా పంపిణీ చేశారన్నారు. వేంపల్లిక్రాసులో ఆటోశివ వారి ఇంటిలో బాడుగకు ఉన్నసమయంలో ఇంటిపట్టాలు, రికార్డులను మేము ఇంటిలో లేనిసమయంలో దొంగలించారని అనంతరం నా సంతకాన్ని ఆటోశివ, అతని స్నేహితుడు సలీమ్, భార్య పర్వీన్‌తాజ్‌లు కలసి పోర్జరీ చేసి జాగాను సలీంకు విక్రయించినట్లు పేర్కొంది. నా భర్త మృతి చెందడంతో వికలాంగుడైన కుమారున్ని పోషించడానికి ఇబ్బంది పడుతున్నానని పేర్కొంది. నా ఇళ్ళు నాకు ఇవ్వాల్సిందిగా కోరగా ఆటోశివ, సలీంలు కలసి నీకు దిక్కుఉన్నచోట చెప్పుకోమంటూ నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. అంకిశెట్టిపల్లె పంచాయితీ సెక్రటరీకి పలుసార్లు మొరపెట్టుకొన్నా ఫలితం లేకపోయిందన్నారు. నకిలీ పత్రాలు, సంతకాలు పోర్జరీ చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటోంది.

జగనన్న ఆరోగ్య సురక్ష

రామసముద్రం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని కెసిపల్లె పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం వైస్ ఎంపిపి రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంకు ఐసిడిఎస్ సూపరల్‌వైజర్, ఆరోగ్య సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎల్ఎచ్‌ఓలు, సచివాలయ కన్వీనర్ నందరెడ్డి, నరేష్, సుగుణమ్మ, ఈశ్వర్‌రెడ్డి, బాబు, పంచాయితీ కార్యదర్శులు వాలంటీర్లు, సంఘమిత్రలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓజోన్‌పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కురబలకోట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. శనివారం మిట్స్ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తీసుకునే ప్రతి నిర్ణయంపై ఓజోన్‌పొర క్రమంగా క్షీణిస్తుందన్నారు. భూతాపం పెరిగినా, వర్షాలు కురవకపోయినా, అడవులు నశించిన కాలుష్యం ఎక్కువైన తదితర అనర్థాల వల్ల ఓజోన్ పొర రోజు రోజుకు దెబ్బతింటోందని ఆయన తెలిపారు. ఓజోన్‌పొర పరిరక్షణకు విద్యార్థులు, అధ్యాపకులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిని పురస్కరించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.ప్రతిభ కనపరచిన విద్యార్థులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో విభాగాదిపతులు రంజిత్‌బాస్కరన్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

కురబలకోట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

టిడిపి అధినేత చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం టిడిపి నాయకులు మండలంలోని ముదివేడు వద్ద ఉన్న దండుమారెమ్మ ఆలయంలో 101కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సిఎంను వెంటనే విడుదల చేయాలని నినాదాలుచేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఫలాలను అందించే గొప్ప దాక్షనికుడని చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సభబు కాదన్నారు. ఆయననుఅక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని ఆయన ఖండించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రుద్రా బాలక్రిష్ణ, మాజీ ఎంపిపి శీతి భూమిరెడ్డి, డిఆర్.వెంకటరమణారెడ్డి, అయూబ్‌బాషా, మోహన్‌రెడ్డి, గడ్డం నరసింహులు, లతీఫ్, శంకర్‌రెడ్డి, చామంచి రెడ్డప్పలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సంఘాలకు ఎంతైనా రుణ సౌకర్యం అందిస్తాం

– ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని ఐకేపీ మహిళా సంఘాలకు ఎంత రుణమైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. శనివారం ఆయన ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్‌తో కలిసి మహిళా సంఘాలతో సమీక్ష జరిపి రుణాలు అవసరం ఉన్న గ్రూపులకు సీసీల సహకారంతో కార్యాలయంలోనే రుణాల పంపిణీ కార్యక్రమానికి డాక్యుమెంటేషన్ నిర్వహించారు. మండలంలో ఇప్పటికే సుమారు రూ.5కోట్లు మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేశామని రుణాల రికవరీలో సైతం మహిళలు చూపిస్తున్న చొరవ ఐకేపీ అధికారుల దూరదృష్టి అభినందనీయమన్నారు. ఏటీఎం గంగాధర్ మాట్లాడుతూ మహిళా సంఘాల గ్రూపు రుణాల చెల్లింపుతో పాటు శ్రీనిధి రుణాలతో పాడి పెంపకం, చిరువ్యాపారాలతో ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు బద్రి, భవానీ శంకర్, ఆదిలక్ష్మి, అంషీరా బేగం, ఎమ్మెస్ ప్రెసిడెంట్ కొట్టాల కుమారి, వీవో సభ్యులు, మహిళా సంఘాలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

వర్గీకరణ రిలే దీక్షలు ఢిల్లీ తలుపులు తాకేలా చేస్తాం

– వేటా మల్లికార్జున

తంబళ్లపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

బీజేపీ ప్రభుత్వం వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మోసం చేశారని మా నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహారదీక్షలతో ఢిల్లీలోని పార్లమెంటు ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలను తాకేలా దీక్షలు కొనసాగిస్తామని ఎంఎస్‌పీ నాయకుడు వేటా మల్లికార్జున పిలుపునిచ్చారు. శనివారం తంబళ్లపల్లెలో జరుగుతున్న రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేడు రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తే ఉపేక్షించేది లేదని రాబోయే ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోతే రాజకీయ పార్టీలకు శృంగభంగం తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం దళిత బాంధవుడు డా.అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్యబద్ధంగా వర్గీకరణ సాధించేంత వరకు పరాట పటిమ సడలించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు భాస్కర్, గంగాధర్, బొజ్జప్ప, మారప్ప, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వాలు అండ

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలన్నీ నిరుపేదల ఆరోగ్య భద్రత కోసమేనని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎన్నో కార్యక్రమాలును గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రవేశపెట్టారని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భవ, టీవీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం సైతం 104 ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్‌ను తీసుకొచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన పథకాలు అన్నింటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకోకుండా ప్రభుత్వాసుపత్రిలను ఆశ్రయించి వైద్యం అందుతుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ ఫైరోజాబేగం, విండో అధ్యక్షులు శ్రీధర్ రాయల్, సీనియర్ నాయకులు చింతల ఆనందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలలో భాగంగా అండర్-14, 17 క్రీడాకారులకు రన్నింగ్, లాంగ్‌జంప్, అథ్లెటిక్స్ పోటీలను ఎంపీడీవో సురేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో తమ సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో తంబళ్లపల్లె పేరు నిలపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించగా అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాణించడం విశేషం. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు మదన్‌మోహన్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

– ప్రధానోపాధ్యాయుడు సంపత్‌కుమార్

కలికిరి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చదివేవాండ్లపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్‌కుమార్ అన్నారు. ఇటీవల పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మండల స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులను శనివారం నియోజకవర్గస్థాయి పోటీలు ప్రధానోపాధ్యాయురాలు ఎం.శారద, జయమ్మ, సంపత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో 430 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలో ఎంపికైన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, పీడీలు సంపూర్ణమ్మ, నారాయణరెడ్డి, ఉషారాణి, ముబారక్, రియాజ్, ఆనంద్, నరేంద్ర, ప్రదీప్, సహదేవనాయక్

అవ్వాతాతలకు ఆసరాగా నిలుస్తున్న సిఎం జగన్

చిన్నమండెం, సెపె ంబర్ 16ప్రభాతవార్త:

అవ్వాతాతలకు సిఎం జగన్ ఆసరాగా నిలిచారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నమండెంలో జరిగిన నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన వాలంటీర్లు ఇంటికి ఇచ్చి పింఛన్ అందిస్తుండడంతో లబ్దిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. చిన్నమండెం మండలానికి 272 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. నూతన పెన్షన్లతో కలసి ఒక చిన్నమండెం మండలంలోనే 5289 పెన్షన్లు పంపిణీ అవుతున్నాయన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ అర్హతే ఆధారంగా జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ విప్లవాన్ని సిఎం జగన్ కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసిపి నాయకుడు బాబురెడ్డి, ఎంపిటిసిలు ఎజాస్ అలీ; రమేష్, సర్పంచ్‌లు. నజీర్ బాషా, లోకేశ్వర్, జేసీబీ శేఖర్, పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు,మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలకు బెయిల్ రావాలని రామాలయంలో ప్రత్యేక పూజలు

చిన్నమండెం, సెప్టెంబర్ 16ప్రభాతవార్త:

గ్రామంలో వెలసిన బలిజపల్లి రామాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పుంగనూరు ఆంగళ్లు ఘటనలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలపై బనాయించిన అక్రమ కేసులలో త్వరగా బెయిల్ రావాలని, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కలిసి సీతక నరసింహారెడ్డి, దూల శ్రీనివాసులుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు, అభిషేకాలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్‌లు, మండల స్థాయి బిసి నాయకులు, మండిపల్లి అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సి.కె.దిన్నె పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

కడప క్రైం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

సి.కె.దిన్నె పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, దిశ యాప్, మహిళలపై జరిగే నేరాలు, ఆన్‌లైన్ సైబర్ మోసాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లా ఎస్పీ వెంట కడప రూరల్ సీఐ విజయభాస్కర్‌గౌడ్,సి.కె.దిన్నె ఎస్సై అరుణ్‌రెడ్డిలు ఉన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణకై అందరం ప్రమత్తిద్దాం

జూనియర్ సివిల్ జెడ్జి కే.శారద

రాయచోటి,సప్టంబర్16,ప్రభాత వార్త:

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డైట్, రాయచోటి నందు జరిగిన విద్యార్థులకు న్యాయ సలహాలు కార్యక్రమములో ఓజోన్ సమస్త జీవకోటికి రక్షణ కవచంలా ఉంటుందని అన్నమయ్య జిల్లా జూనియర్ జివిల్ జడ్జి కే.శారద అన్నారు. పిల్లలకు వారి ప్రధాన హక్కులను మరియు విధులను గూర్చి తెలియజేశారు. పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే వారు న్యాయం కోసం ఎటువంటి అంశాలకు ఎవర్నీ సంప్రదించాలి అనే విషయాలను తెలియజేశారు. నేడు మానవులు తమ సుఖమంతమైన జీవితం కోసం పర్యావరణాన్ని ఎలా నాశనం చేస్తున్నాడో తెలియజేశారు.పర్యావరణం కాలుష్యం కాకుండా త్రిఆర్ పద్ధతుల గూర్చి తెలియజేశారు. కార్యక్రమమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు

– ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

బద్వేలు డిపోకు చెందిన బద్వేలు నుంచి కడప వెల్లే ప్రయాణికులకు ఆర్టీసీ చేరువ దిశగా అలాగే ఆదాయం పెంచేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు బద్వేలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆర్టీసీ ఆల్ట్రా పల్లెవెలుగు బస్సులో గిఫ్ట్ స్కీం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రయాణికులు వారి ప్రయాణం తరువాత టికెట్ వెనక వారి అడ్రస్, ఫోన్ నంబరు రాసి గిఫ్ట్ బాక్సులో వేయడం జరుగుతుంది. ప్రతి నెలా 2వ శనివారం, 4వ శనివారం బాక్సు తెరచి లక్కీడిప్ తీయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శనివారం మొదటి బహుమతి వెంకట సుబ్బయ్య(9441007484), 2వ బహుమతి లక్ష్మీ(6302000495), 3వ బహుమతి తిరుపాల్(9505753996)కు బహుమతులు అందజేశామన్నారు.

దేవసముద్రంలో గడప గడపకు

పుల్లంపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతి దేవసముద్రం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఉపసర్పంచ్ మూరి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం నిర్వహించే పలు కార్యక్రమాలను, పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామనాథం, మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ ముస్తాక్, ఎంపిడిఒ, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి, పాపిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఇతర నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. శనివారం దేవసముద్రం దళితవాడ, అరుంధతివాడ, వడ్డిపల్లె గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది.

చంద్రబాబుకు సంఘీభావంగా రక్తంతో సంతకాలు

రాయచోటి,సప్టంబర్16,ప్రభాత వార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారి యొక్క రక్తంతో సంతకాలు చేసి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, గాలివీడు సంబేపల్లె, చిన్నమండ్యెం మండలాలకు చెందిన తెలుగు చేశం పార్టీ నాయకులకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సంద్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు రోజు రోజుకు ఉద్యమాలు ఉధృతం అవుతన్నాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అత్యధిక మెజారిటీ విజయం సాధిస్తుందని తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవుతాడని జ్యోష్యం చెప్పారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద మహిళాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైయస్సాఆర్ కాపు నేస్తం

మున్సిఫల్ చైర్మెన్ పయాజ్ బాషా

రాయచోటి,సప్టంబర్16,ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం వైయస్ఆర్ కాపు నేస్తం పథకం ద్వారా మహిళల బతుకుల్లో వెలుగులు నింపుతోందని మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు గ్రామంలో బహిరంగ సభా వేదిక నుండి వైయస్ఆర్ కాపు నేత ం పథకం కింద వరసగా 4వ ఏడాది రాష్ట్రంలోని అర్హులైన 3,57,844 మంది కాపు, బలిజ,ఒంటరి, తెగల పేద మహిళలకు రూ.536.77 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లోనికి బటన్ నొక్క జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నందు మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ బాషా, మార్కెట్ యార్డు చైర్మెన్ వెంకటేశ్వర్లు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి సందప్ప, వివిధ శాఖల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లాలోని 10,596 మంది లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లోనికి రూ.15,89,40,000 లు జమ చేయడ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. మహిళలు వాళ్లు వారి కాళ్ల మీద నిలబడుకోవాలనే మంచి ఆలోచనతో వైయస్సార్ కాపు నేస్తం పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఏడాది మహిళకు రూ.15 వేలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఈ డబ్బుతో మహిళలు వారి జీవనోపాది అవకాశాలు, వారి ప్రమాణాలు మురుగు పరచుడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలు 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్యగల వయస్సున్న పేద మహిళలు వారి జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చన్నారు. అనంతరం కాపు నేస్తం చెక్కులను అందించారు.

పురుగు మందుల దుకాణాలు తనిఖీ

దువ్వూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

దువ్వూరులోని పలు పరుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణంలో ఉన్న మందులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా, కాల పరిమితి ఉందా, లేదా అలాగే వాటికి చెందిన పీసీ సర్టిఫికెట్లు జత చేశారా లేదా అనే విషయాలు పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న పలు రకాల మందులను తనిఖీ నిమిత్తం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులు విక్రయించే సమయంలో దుకాణదారులు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, ఆ రసీదులో మందులకు సంబంధించిన కాలపరిమితి తదితర వివరాలు నవమోఎదు చేయాల్సి ఉందన్నారు. నిబందనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయండి

ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి



నందలూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

నందలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సౌభాగ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమను మండల వైద్యాధికారులు, సిబ్బంది అందరూ కలిసి స్థానికంగా ఉన్న వాలంటీర్‌లు, గృహ సారథులు కలుపుకొని ముందుకు పోవాలని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి ర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో గొప్పగా పథకాలు అమలు చేయాలని చేస్తున్న మండలంలో మాత్రం నామమాత్రంగా అమలు చేస్తున్నారని అన్నారు. సురక్ష కార్యక్రమంలో వచ్చినవారికి ఇప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వలేదని చెప్పారు. అన్ని మండలాల్లో పూర్తి చేసుకొని ముందు ఉంటే మన మండలంలో మాత్రం అంత అంతమాత్రంగా జరుగుతున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు సృజన, చంద్రశేఖర్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి రాజేంద్ర, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, ప్రసాద్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సూర్యనారాయణ, వైఎస్ఆర్‌సిపి నాయకులు నడివీధి సుధాకర్, హిమగిరినాథ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

– ముక్కా రూపానందరెడ్డి ఫౌండేష్ సమాజానికి ఆదర్శం

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు నేనున్నానంటూ ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ చేతుల మీదుగా పుల్లంపేట మండలం ఉత్త మవారిపల్ల గ్రామానికి చెందిన మోహన్‌కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆయన కుమారుడు జెనె టిక్ డిసార్డ్స్ సంబంధించిన వ్యాధి చికిత్స కోసం రూ.30వేలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

ప్రవాసాంధ్రుల సమస్యలను ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీఎస్) పరిష్కరిస్తున్నది. వారి సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కడపలో ఆయన మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వెళ్లి ఆర్థికంగా బలపడినవారు ఉన్నారని, ఖాదర్‌బాషా లాంటి అభాగ్యులు కొందరు ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో మేడపాటి వెంకట్ అధ్యక్షతన ఏపీఎన్ఆర్టీఎస్ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిసునతన్న తీరు అభినందనీయమన్నారు. డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ మాట్లాడుతూ కమలాపురానికి చెందిన ఖాదర్‌బాషా జీవనోపాధి కోసం ఏడాది క్రితం బేకరీ కంపెనీలో పని చేసేందుకు కువైట్ వెళ్లారు. అక్కడ ఏకంగా 12 గంటల పాటు నిలబడే పని చేయాల్సి వచ్చేదని, పని భారం ఎక్కువ కావడం కారణంగా మరో వైపు ఖాదర్‌బాషా అర్ధాంగి అనారోగ్యం సమస్యతో బాధపడు తుండేది. ఈ కారణాలతో ఇండియాకు పంపించాలని ఖాదర్‌బాషా కోరినప్పటికీ స్పాన్సర్, మేనేజర్ అంగీకరించలేదు. రెండేళ్లు పూర్తి అయ్యే వరకు పంపమని, పైగా కేసు పెడతామని భయబ్రాంతులకు గురి చేశారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు హృదయతుల్లా దృష్టికి ఖాదర్‌బాషా కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. ఖాదర్‌బాషా విషయాన్ని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి హృదయతుల్లా వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డి కటిక ఖాదర్‌బాషా పరిస్థితి వివరించి వదెంటనే ఇండియా పంపే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పాన్సర్, మేనేజర్‌తో ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ షేక్ జాఫర్ అలీ మాట్లాడి ఖాదర్‌బాషాను సురక్షితంగా ఇండియా పంపారు. కార్యక్రమంలో కువైట్ ఏపీఎన్ఆర్టీఎస్ ప్రొవిజనల్ కోఆర్డినేటర్ ఎన్.రవి. సుబ్బారెడ్డి, కడప ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ అన్సర్, బాబు బై,బాలయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైకాపా లక్ష్యం

వేంపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :

అభివృద్ధి, సంక్షేమమే వైకాపా లక్ష్యమని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి తక్షణమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. శనివారం ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కింద 90శాతం రుణ సౌకర్యం కల్పిస్తోందని, 35శాతం సబ్సిడీ కింద సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రీసోర్సు పర్సన్ శివయ్య వివరించారు. ఆయా శాఖల అధికారులు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి సూచించారు.కార్యక్రమంలో ఎంఎంపీ లక్ష్మిగాయత్రి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, రమణమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :

వేంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 15, 16తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన క్రీడా పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఖోఖో అండర్14 విభాగంలో 12మంది, అండర్-17 విభాగంలో 9మంది, కబడ్డీ అండర్14 విభాగంలో రెండు, అండర్17 విభాగంలో ఒకరు, త్రోబాల్‌లో అండర్14 విభాగంలో 8మంది బాలికలు, అండర్17 విభాగంలో 10మంది, డిస్కస్ అండర్14 విభాగంలో ఇద్దరు, అండర్ 17విభాగంలో ఒకరు, 400మీటర్లులో అండర్17 విభాగంలో ఒకరు, 800మీటర్లలో అండర్ 14 విభాగంలో ఇద్దరు, అండర్17 విభాగంలో ఒకరు, 600మీటర్లలో అండర్-14 విభాగంలో ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు, 3000మీటర్లలో అండర్-17 విభాగంలో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

– లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ ః

వేంపల్లెలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీలలో ప్రతిభ చూపారు. అండర్14 విభాగంలో ఖోఖోలో అజ్ఫర్, కబడ్డీలో ఎస్.అబ్దుల్ వహాబ్, యోగా విభాగంలో సమీర్, ఎస్.ఆదిబా, టెన్నికాయిట్ విభాగంలో అఖిల్ అహమ్మద్, అన్వర్‌బాషాలు ఎంపికయ్యారు. అలాగే అండర్17 విభాగంలో కబడ్డీ బాలుర విభాగంలో మహమ్మద్ రియాన్, యోగా విభాగంలో ఫైజా, జిక్రా సాల్వేహ, వినయ్‌కుమార్, అథ్లెట్స్ రన్నింగ్ 100మీటర్లు, 200మీటర్ల విభాగంలో మహమ్మద్‌రియాన్ ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎఫ్.బాషా మాట్లాడుతూ జిల్లాస్థాయి నుండి ఉన్నత స్థానాలకు విద్యార్థులు రాణించాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ ముబీనా, డైరెక్టరు అన్వర్‌ఉల్ హక్, ఇక్బాల్‌బాషా, పీఈటీ జనార్ధన్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటిఎస్‌లో అధికారుల మాయాజాలం!

లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల పంచాయతీ రెడ్డివారి పల్లికి చెందిన మద్దిరేవుల విశ్వనాథరెడ్డి రిటైర్డ్ టీచర్ యొక్క ఇంటి స్థలం మరియు ఇల్లు లక్కిరెడ్డిపల్లె మెజిస్ట్రేట్ కోర్టు జడ్జిమెంట్ ప్రకారం పొందిన వాటాను ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ ద్వారా ఆ ఇల్లు స్థలము ఇతరులకు రిజిస్టర్ చేయించడంలో అధికారులు మాయాజాలం ప్రయోగించారు పూర్వాపరాలు పరిశీలిస్తే 2001 వ సంవత్సరం కోర్టు రీత్యా పొందిన ఆస్తి ఇల్లు ఇటీవల ఓ టి ఎస్ పథకం ద్వారా 2022 మార్చిలో రిజిస్టర్ చేయడం జరిగింది ఈ విషయమై లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ సబ్ రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్తే ఒకరిపై మరొకరు పై చెప్పడం జరుగుతుందని బాధితుడు వాపోయారు తమ వద్ద అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయని అయితే అధికారులు ఇతరులకు పట్టా చేయడంలో చేతివాటం ప్రదర్శించారని ఆయన ఆరోపించారు ఓ టి ఎస్ ద్వారా పట్టా పొందిన వ్యక్తుల పిల్లలు ప్రభుత్వ ఉద్యోగులు కావడం గమనార్హం పట్టా పొందిన వ్యక్తులు ఇద్దరు, ఒకరు కడపకు చెందినవారు మరొక వీరబల్లి మండలం కు చెందినవారు అయితే వీరికి మాత్రం ఎలా ఓ టి ఎస్ ద్వారా పట్టా ఇచ్చారు అధికారులకే ఎరుక.

వైకాపా రాజకీయ కక్షలతో కేసులు నమోదు చేయడం అన్యాయం

పీలేరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్తః

కలికిరి తెదేపాలో చురుకుగా పార్టీకి సేవలందిస్తున్న కార్యకర్తలపై వైకాపా రాజకీయ కక్షలతో కేసులు నమోదు చేయడం అన్యాయమంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు కిశోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా తనూజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడుతో పాటు పీలేరు నియెజకవర్గ పరిధిలో సంబంధం లేని వారిపై అక్రమ కేసులు నమోదుచేసి రాక్షసానందం పొందడం వైకాపా నియంత ప్రభుత్వానికి నిదర్శనమని విమర్శించారు. అనంతరం కలికిరి పట్టణంలోని అక్రమ కేసులు ఎదుర్కొంటున్న టీడీపీ ప్రముఖ నాయకులు కలికిరి మండల అధ్యక్షులు నిజాముద్దీన్, గిరీష్, మద్దెల, యర్రమరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షులు అగస్తీశ్వర, కలికిరి మండల ఎస్టీ అధ్యక్షులు వర్మ, మదుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా గొల్లపల్లె శ్రీదేవి

కడప లీగల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

కడప జిల్లా ప్రదాన న్యాయమూర్తిగా గొల్లపల్లె శ్రీదేవిని నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన సీనియర్ సివిల్ జడ్జీ పదోన్నతులు, బదిలీలలో భాగంగా గొల్లపల్లె శ్రీదేవిని జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఈమె అనంతపురం ఫ్యామిలీ న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అలాగే జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పని చేస్తున్న శ్రీమతి జి.గీతను మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా జిల్లా కోర్టులో నియమించారు. అలాగే అనంతపురం, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా, సీనియర్ సివిల్ జడ్జీగా పనిచేస్తున్న గరికపాటి దీనబాబును పదోన్నతి కల్పించి కడప ఎస్సీ, ఎస్టీ మరియు 4వ అదనపు జిల్లా జడ్జీగా నియమించారు. జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఆంజనేయప్రసాద్ తరువాత కొన్ని రోజుల పాటు 4వ అదనపు జిల్లా జడ్జీ గీత ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలను చేపట్టారు. అలాగే ఖాలీగా ఉన్న మొదటి జిల్లా న్యాయమూర్తి పదవి కూడా ఖాళీగా ఉండడం ఆమె అదనపు బాధ్యతలను చేపట్టి నిర్వహిస్తుండేది. 4వ అదనపు జిల్లా జడ్జీ శ్రీమతి గీత 4 కోర్టులకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించేవారు. శుక్రవారం రాత్రి విడుదలైన జడ్జీల పదోన్నతులు, బదిలీలలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా గొల్లపల్లె శ్రీదేవిని 4వ అదనపు జిల్లా జడ్జీగా, దీనబాబును మొదటి అదనపు జిల్లా జడ్జీగా, శ్రీమతి గీతను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీ